## ★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు


CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 4-122, SUNDAR NAGAR,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 3 | సంచిక : 2 | ఎడిటర్ : వై. కనకరాజు | 2008 అక్టోబర్ 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-


★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.




భూమిపై ఇంతవరకు జన్మించిన వారిలో యేసుక్రీస్తుకు వున్న స్థానం మరెవ్వరికీ లేకపోవుట జగమెరిగిన సత్యం. మానవ జీవితాలలో కాలానికి వున్న ప్రాముఖ్యత మరిదేనికిని లేదు. గడచిన కాలాన్ని వెనక్కి తేలేము. రాబోయే కాలంలో ఏమవుతుందో మనకు తెలియదు. అలా భవిష్యత్తు చెప్పగలవాడు దేవుడేనని మానవులెవరూ చెప్పజాలరని ఆస్తికులు (దేవుడున్నాడని నమ్మేవారు) తలంచు తప్పు కాదు. కాలాన్ని లోబర్చుకుని శాసించేవాడు దేవుడేనని బైబిలు చదివిన వారెవరైనా సులువుగా గ్రహించగలరు. దేవుని కుమారునిగా లోకంలో నమ్మబడి క్రైస్తవులచే కీర్తించబడుతున్న యేసుక్రీస్తు జీవించు సమయంలో ఆయనే పలికినట్లు బైబిల్‌నందు వ్రాయబడిన మాట...

**★ కాలములను, సమయములను తండ్రి తన స్వాధీన మందుంచుకొని యున్నాడు. వాటిని తెలుసుకొనుట మీ పనికాదు**

దేవుని స్వాధీనంలో వున్న కాలాలు, సమయాలు మనిషి తెలుసుకొనుటకు ప్రయత్నించి భంగపడుట మనమనేక సార్లు చూస్తుంటాము. రేపేమి జరుగుతుందో మానవమాత్రులెవ్వరూ చెప్పజాలరు. అలా చెప్పిన వారి మాటలు నమ్మినవారు అమాయకులే. అలా ఎవరైనా చెప్పినను ఆ పూటకు ఆనందింపచేయుటకు వారు చెబుతున్నారని వారికి తెలుసు. వీరికీ తెలుసు.

కాలాన్ని లెక్కించుటకు ప్రపంచ ప్రజలందరి మనస్సులలోనూ శకపురుషునిగా యేసుక్రీస్తును ఎన్నుకొనునట్లు చేసిన దేవునికి స్తోత్రం. దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును భూలోకానికి పంపి తన చిత్తం నెరవేర్చుకున్నట్లు బైబిలు చదివిన క్రైస్తవులందరికిని తెలుసు. దేవుని చిత్తాన్ని సంపూర్ణంగా భూమిపై యేసుక్రీస్తు నెరవేర్చుటచే ఆయనకు మానవులందరిపై అధికారం ఇవ్వబడిందని బైబిలు చదివిన క్రైస్తవులు నమ్ముతారు. అందువలన క్రైస్తవులు బైబిల్ గ్రంథ ప్రాశస్త్యాన్ని గూర్చి తెలియని అనేకులకు తెలియజేస్తారు. అందుగల యేసుక్రీస్తుని గూర్చిన సువార్త ప్రకటించుట తప్పుకానేరదు! అది ప్రభువైన యేసుక్రీస్తు తనను నమ్మిన వారికి ఇచ్చిన ఆజ్ఞగా బైబిల్‌నందు చెప్పబడింది. యేసుక్రీస్తును నమ్మమని చెపుతున్న మన మాటలను కొందరు అడ్డుకొనుటకు కారణం మనం కాదా? ఆలోచించండి. మనం బైబిల్‌ను ఓ క్రమంలో చదివి సక్రమంగా బోధిస్తే మనకు విరోధంగా అడ్డు చెప్పే వారెవరు? ఆయన ఘనమైన మాటలు గల బైబిల్ గొప్పతనం చాటాలి. ఎదుటి వారిని కించపరిచి సువార్త చేయుట క్రైస్తవులకు తగదని గుర్తెరగాలి.


*(మిగతా వచ్చే సంచికలో.....)*



తండ్రియైన దేవునికి, ప్రభువైన యేసుక్రీస్తుకే మహిమ కలుగును గాక




ప్రభువునందు ప్రియులకు!

క్రైస్తవ కుటుంబాల నుండి ఇంతకు ముందెన్నడూ రానటువంటి వినూత్న పోకడలతో తెలుగు వారందరి ముందుకు త్వరలో రాబోతుంది "ఆశీర్వాదం" మాస పత్రిక. చదివిన వారందరు ఇంకో కరికి తెలిపే విధంగా "ఆశీర్వాదం" ఉండాలనే మా ఆశ. మీరంతా సహకరిస్తే అదేమంత పెద్ద విషయం కాదు. అందుకు మీ ప్రార్ధనా సహకారాలు ఎంతైనా అవుసరం. అమూల్యమైన ఓ గొప్ప మాస పత్రిక "ఆశీర్వాదం" అని మీరు చదివిన తర్వాత చెప్పక మానరు. ఇది నిజం. మా కొరకును ప్రార్ధించుడి. మీ ప్రేమను బట్టి ....

**దేవునికి స్తోత్రము**



## పత్రికా స్వేచ్ఛపై దాడి!

### ఎడిటర్స్ గిల్డ్ స్పందన

### నిషేధంతో నష్టమేం లేదు టీవీ ఛానెళ్ల ప్రతినిధులు

**న్యూఢిల్లీ :** ఎగ్జిట్ పోల్స్ ప్రచురణ, ప్రసారాన్ని నిషేధించాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని ఎడిటర్స్ గిల్డ్ వ్యతిరేకించింది. ఇది పత్రిక స్వేచ్ఛపై దాడేనని వ్యాఖ్యానించింది. "ఎగ్జిట్ పోల్స్‌ను విశ్లేషిచి, ప్రజలకు అందించే విషయంలో నాణ్యత పెరగాల్సి ఉందన్న విషయాన్ని అంగీకరిస్తారు. పూర్తిగా దాన్ని నిషేధించడాన్ని వ్యతిరేకిస్తాం" అని గిల్డ్ ప్రదాన కార్యదర్శి కె. సదానంద మూర్తి చెప్పారు. ప్రజాభిప్రాయాన్ని విశ్లేషించే చక్కటి పరికరం ఎగ్జిట్ పోల్సని అన్నారు. ఇది పత్రికల వ్యవహారాన్ని జోక్యం చేసుకోవడమేనని వ్యాఖ్యానించారు. ఇంతవరకు ఏ ఎగ్జిట్ పోల్ కూడా శాస్త్రీయంగా నిర్వహించలేదని చెప్పారు. పరిణతి చెందిన ఓటర్లు ఉన్న పశ్చిమ దేశాలకు చెందిన ఈ విధానాన్ని నేరుగా అప్పు తెచ్చుకుంటే ఎగ్జిట్ పోల్స్‌లో తప్పుడు ఫలితాలే వస్తాయన్నారు. మీడియా ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశం కూడా ఉందని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల నష్టమేమీ లేదని ఐబీఎన్ 7 ప్రతినిధి ఆశుతోష్ చెప్పారు. ఎగ్జిట్ పోల్స్ విశ్వసనీయత ఘోరంగా ఉందని జీ నూస్ ప్రతినిధి వరుణ దాస్ అన్నారు.

## ప్రభుత్వ పాలనలో ప్రజలకు సుఖశాంతులు



**హైదరాబాద్ :** విజయదశమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్య మంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సూచిక విజయదశమి అని అన్నారు. బుధవారం సచివాలయంలో అత్యవసరంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్థిక మంత్రి రోశయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. "ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రతీ సమస్యపై నాలుగున్నరేళ్ల కాంగ్రెస్‌పాలనలో విజయం సాధించిందని ఈ శుభ సందర్భంలో రాష్ట్ర ప్రజలకు తెలిపారు. ఈ విజయంలో ప్రభుత్వం కన్నా ప్రజలపాత్రే ఎక్కువగా ఉందని అభిప్రాయం వెల్లిబుచ్చారు. 199 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసి రాష్ట్రానికి ఉన్న అన్నపూర్ణ పేరును నిలబెట్టాం. నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళా సాధికారత... మాటల్లో కాకుండా చేతల్లో చూపించాం అని వై.ఎస్. చెప్పారు.

## అమెరికా ఆర్థిక సంక్షోభంపై శత్రు దేశాల సంబరాలు! ఇది దేవుడి దెబ్బ ?!

**కైరో :** అమెరికా తాను చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం అనుభవిస్తోందని, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి దేవుడే కారణమని అగ్ర రాజ్యానికి శత్రువులు అభివర్ణించారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడంతో పశ్చిమాసియాలోని కరడుగట్టిన ముల్లాలు, హమాస్, అల్‌కాయిదా వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన తీవ్రవాదులు సంబరాలు చేసుకుంటున్నారు.

అమెరికా ఆర్థిక సామ్రాజ్యం కుప్పకూలి పోవడాన్ని మనం చూస్తున్నాం అని శుక్రవారం ప్రార్థనల సందర్భంగా భక్తులను ఉద్దేశించి గాజా స్ట్రీప్‌లోని హమాస్ ప్రధానమంత్రి ఇస్మాయిల్ హనియెహ్ అన్నారు. పాలస్తీనా, సోమాలియా, ఇరాక్, అఫ్ఘానిస్థాన్ తదితర ముస్లిమ్ దేశాల ప్రజానీకపు హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డందుకు అమెరికా అనుభవిస్తోందని ఆయన చెప్పారు. అయితే అమెరికా సంక్షోభపు సెగ పశ్చిమాసియాను కూడా తాకడం గమనార్హం. గత వారంలో పశ్చిమాసియా లోని స్టాక్ మార్కెట్లు పది శాతం పైగా పడిపోయాయి. ప్రపంచానికి అమెరికా అంటించిన ద్రవ్యోల్బణం, ద్రవ్యలోటు వంటి ఆర్థిక వైరస్‌లు ఇప్పుడు ఆ దేశపు మెడకే చుట్టుకున్నాయని ఇరాక్ అధ్యక్షుడు అహ్మది నెజాద్ అన్నారు. అమెరికా ఆర్థిక సంక్షోభంపై అల్‌కాయిదా ఆనందం వ్యక్తం చేసింది.

### లోకోక్తులు

- ప్రయత్నిస్తే గెలవచ్చు ఓడచ్చు కాని ప్రయత్నించకపోతే ఓటమి ఖాయం
- ప్రశ్నించడం ఆపేయడం అంటే మూర్ఖుని ముద్ర దాల్చడమే.


**క్రైస్తవనాడు ఆహ్వానం**

పాఠకులకు మరియు కాపర్లకు ఓ విన్నపం!
మీరు విశాఖ వారైనా, దూరప్రాంతాలవారైనా
మీకిదే మా ఆహ్వానం!!
మీ రాక, మీ ప్రార్థనలు మాకు ఆశీర్వాదం

ప్రతీ నెల 20 తేదీన సా॥ కార్యాలయం వద్ద ప్రార్థన జరుగుతుంది. అవకాశం ఉన్నవారు పాల్గొనాలని తెలియజేస్తున్నాం

బస్సురూట్ : దూర ప్రాంతాలనుండి వచ్చేవారు ఆర్.టి.సి. కాంప్లెక్స్ నుండి 52డి బస్సులో సుందర్‌నగర్ స్టాప్‌లో దిగి కుడివైపు చూస్తూ రండి కార్యాలయం కనబడుతుంది

H.O. : D.No. 4 -122, SUNDAR NAGAR,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040
Cell : 9490266640, 9346960601, 9292006116,


## ★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

## ★ దుష్టులకు నెమ్మది యుండదని యెహోవా సెలవిచ్చుచున్నాడు



*అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయం మేరకు బైబిలుపై క్రైస్తవ, క్రైస్తవేతరులకున్న సందేహాలు ప్రశ్నల రూపంలో ఇవ్వబడుతున్నాయి. జవాబు తెలిసిన వారు వివరంగా లేఖనాధారము చేసుకుంటూ వ్రాయండి. అవి రాబోవు సంచికల్లో ప్రచురిస్తాం. తద్వారా అనేకులకు జవాబులు తెలిసి సేవలో బలంగా వాడబడతారు. మేమిచ్చిన ప్రశ్నలే కాకుండా మీ మీ ప్రాంతాల్లో మీకు వినికిడిలో కొచ్చిన ప్రశ్నలు మరియు తెలిస్తే వాటికి జవాబులు మాకు వ్రాయండి. సంతకం చేసిన మీ ఫోటో, అడ్రసు, ఉంటే ఫోన్ నెంబరు తప్పని సరిగా పంపండి. వాటిని కూడా మీ జవాబుతో లేక ప్రశ్నలతో పాటు వీలైతే ప్రచురిస్తాం.*




### ఇప్పటి వరకు మా వినికిడిలో కొచ్చిన ప్రశ్నల్లోకొన్నిటిని ఇక్కడిస్తున్నాం

- ఏడేండ్లశ్రమలని తరచుగా వింటుంటాం. దీనిపై బైబిలు వివరణేంటి? సాక్ష్యమంటే ఏంటి? సాక్ష్యం ఎవరికోసం ఎవరివ్వాలి?
- హేరోదు రెండు సంవత్సరాల్లోపు పిల్లల్ని ఏ కారణంచేత చంపాడు?
- దేవుడు కనబడ్డాడని, మాట్లాడారని అనేకులు చెప్తుంటారు? ఆ మాటల్ని ఎంతవరకు నమ్మొచ్చు? ఈ విషయంపై బైబిలేమంటోంది? సువార్త కున్న ఆధిక్యతేంటి? ప్రార్ధనకున్న ప్రాముఖ్యతేంటి?
- యేసు మత్తయిసువార్త 10వ, అధ్యాయం 6వ, వచనంలో తన శిష్యుల్ని అన్యజనుల దారిలోకి వెళ్ళొద్దన్నారు. ఆయనే మరలా సర్వలోకానికి వెళ్ళి సువార్త ప్రకటించమని తన శిష్యులకు చెప్పనట్లు మార్కు సువార్త 16వ, అధ్యాయం 15వ, వచనంలో ఉంది. యేసు తన మాటను తానే మార్చారు
- ఎందుకు? ప్రకటన గ్రంధాన్ని గూర్చి చెప్తూ భవిష్యత్తుని తెలిపే గ్రంధమనే అనేకమంది క్రైస్తవులంటుంటారు! నిజమేనా?
- సాతాను నుండి విడిపించుటకు యేసుబలి అయ్యారని చెప్తుంటారు. యేసుబలి సాతానుకు అర్పించబడిందా? లేక దేవునికా? మానవులకు మరణాంతరం రక్షనుంటుందని అంటుంటారు, నిజమేనా? ఈ విషయంలోనే మరి కొందరు మరణించిన వారికి బదులు భూమిపై
- వేరొకవ్యక్తిని ఎన్నుకొని రక్షిస్తారట! అందువల్ల మరణించిన వ్యక్తికి రక్షణ వస్తుందని చెప్తుంటారు? సంపూర్ణవివరణ ఇవ్వగలరు. తండ్రియైన దేవుడు, పరిశుద్ధాత్మ లేరని యేసు ఒక్కరే కలరని కొంతమంది బోధ. బైబిలు ఈ విషయమై ఏమంటుంది?
- యేసుక్రీస్తు చిత్రపటాల్ని ఆరాధించవచ్చా? అసలు మనిండ్లలో వాటిని పెట్టుకోవచ్చా?
- ఇతర దేవతల్ని అరాధించిన వారిని బైబిల్లో చంపమన్నట్లుందా? అందును బట్టయే పౌలు యేసుని ఆరాధించిన వాళ్ళని చంపాడా?

**మీరు ప్రశ్నాజవాబులు పంపాల్సిన చిరునామా :** **Y.KANAKA RAJU,** POST BOX - **1635,** AKKAYYAPALEM, VISAKHA-530 016

# భార్య

సిస్టర్ డి. కృప

జ్ఞానము గల స్త్రీ తన ఇల్లు కట్టును అని బైబిల్‌లో చలా స్పష్టంగా వ్రాయబడి ఉన్నది. స్త్రీలమైన మనం మన గృహాలను ఏ విధంగా కట్టుకున్నాము అనే విషయాన్ని పరిశీలన చేసుకోవాలి. ప్రత్యేకించి కుటుంబంలో ఒక భార్య ఏ విధంగా ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుందో బైబిల్‌లో దేవుడు చాలా చక్కగా వ్రాసి ఉంచాడు. కనుక ఒక భార్య తన భర్త యెడల ఎలా ఉండాలో బైబిల్ గ్రంథంలో నుండి కొన్ని విషయాల గురించి తెలుసుకుందాము.

**1. భర్తకు లోబడాలి :**

ఎఫెసి 5:22 స్త్రీలారా! ప్రభువునకు వలె మీ సొంత పురుషులకు లోబడియుండుడి.

ప్రియమైన సహోదరిలారా మనం ఏవిధంగా మన భర్తలకు లోబడాలి అంటే యేసుక్రీస్తు తన తండ్రికి ఏ విధంగా లోబడ్డాడో ఆ విధంగా మనం లోబడాలి అని ప్రభువు మన నుండి ఆశిస్తూయున్నాడు. కాని కొన్ని కుటుంబాలలో అన్నీ ఉన్నా మనశ్శాంతి లేకపోవడానికి కారణం లోబడకపోవటమే. భర్త మాటవినాలి. విధేయత చూపాలి. మనం మన భర్త మాట వింటే మన మాట మన పిల్లలు వింటారు కాబట్టి కుటుంబానికి మాదిరికరమైన జీవితం ద్వారానే మన కుటుంబం కట్టబడుతుంది. భర్త మాటకు విధేయత చూపకపోతే బుద్ధిహీనురాలవలె మన ఇంటిని మనమే ఊడబెరుకుకుంటాము.

1 పేతు 3:2 అందువలన వారిలో ఎవరైనను వాక్యమునకు అవిధేయులైతే, వారు భయముతో కూడిన మీ పవిత్ర ప్రవర్తన.... ఈ యొక్క వచన భాగంలో పేతురుగారు చాలా స్పష్టంగా వ్రాసేది ఏమిటంటే మన భర్తలు అవిశ్వాసులు, క్రీస్తును ఎరుగని వారు అయినప్పటికీ మన మంచి ప్రవర్తన వలన, మనం చపే ఆ ప్రేమ మనం లోబడే ఆ తీరును, మన ప్రార్ధన జీవితం ద్వారా ప్రార్ధనకు పోకపోయినా వాక్యం చదువకపోయినా నిన్ను బట్టి నీ నడవడిని బట్టి భర్త క్రీస్తును తెలుసుకుంటాడు 1 పేతురు 3:6 లో అబ్రాహాము భార్యయైన శారా మనకు మాదిరికరంగా ఉన్నది. ఎందుకంటే శారా తన భర్త మాటకు లోబడియున్నది.

**2. భర్తను గౌరవించాలి:**

ఎఫెసి 5:33లో భార్యయైతే తన భర్తయందు భయము కలిగి యుండునట్లు నడుచుకొనవలెను. భయము అంటే గౌరవముతో కూడిన భయము అని అర్ధం. ఇదే వచనాన్ని Easy-to-Read version తెలుగు వాడుక భాష బైబిల్‌లో "భార్య తన భర్తను గౌరవించాలి" అని తర్జుమా చేసారు అలాగే NIV English Bible లలో "The wife must respect her husband" అని వ్రాయబడింది. కనుక భయం కలిగియుండాలి. అని అంటే భర్తను గౌరవించాలి. భర్తను గౌరవించడమంటే మర్యాదగా పిలవటం భర్తతో మర్యాదగా మాట్లాడటం మన పొరుగు దగ్గర గౌరవించడం. చాలామంది ఏం చేస్తారంటే పుట్టింటికి వెళ్ళినప్పుడు తల్లిదండ్రుల ముందు అగౌరవించడం, బంధువుల దగ్గర అగౌరవపరుస్తుంటారు. అలా చెయ్యకుండా ఉండాలి. భర్తలో ఎన్నిలోపాలు ఉన్నప్పటికి ఆయనను గౌరవించాలి. అది మన బాధ్యత. ఆయన అగౌరవపరచబడితే ఆ అగౌరవం మనకేనని మనం గ్రహించి ఆయనను గౌరవించుదాం. మనం గౌరవించకపోతే మన పిల్లలు గౌరవించరు. 2 సమూ:17లో మీకాలు తన భర్త దావీదును మనస్సులో హీనపరచింది. అందుకే జీవితాంతం పిల్లలు లేకుండా గొడ్రాలుగా ఉండిపోయింది.

**3. భర్తను సంతోషపరచాలి:**

1 కొరింధి 7:34 పెండ్లి లయినది అయితే భర్తను ఏలాగు సంతోషపెట్టగలనని లోక విషయమైన వాటిని గూర్చి చింతించుచున్నది. వివాహం అయిన ప్రతి స్త్రీ తన భర్తను సంతోషపెట్టాలి. ఏ విధంగా సంతోషపెట్టాలి అని అంటే నీవు ఏ రీతిగా ఉండాలి అని నీ భర్త కోరుకుంటున్నాడో ఆ విధంగా నీవు ఉండాలి. అలంకరణ విషయంలో భర్తకు ఇష్టమైన రీతిగా అలంకరించుకోవాలి. భర్తను ఇష్టమైన వాటిని వండిపెట్టే విషయంలో భర్తను సంతోషపరచాలి. 1 కొరింధి 7:4 "భర్తకేగాని భార్యకు తన దేహంపై అధికారం లేదు"మ కనుక 1 కొరింధి 7:3 "భర్త భార్యకును అలాగుననే భార్య భర్తకును వారి వారి ధర్మములు నడవవలెను.

భర్త అలసిపోయినప్పుడు, ఉద్యోగ వ్యాపార సమస్యల గుండా వెళ్ళినప్పుడు భార్య ఆదరించి ధైర్యపరచి ప్రోత్సహించడం ద్వారా భర్తను సంతోషపరచాలి. ఆదికాండం 24:67లో ఇస్సాకు తన తల్లి మరణం వల్ల దు:ఖంలో మునిగినప్పుడు అతని భార్యయైన రిబ్కా అతనిని ఆదరించి ఓదార్చింది. తద్వారా ఇస్సాకు దు:ఖ నివారణ పొందాడు.

**4.భర్తకు నమ్మకంగా ఉండాలి:**

నిర్గమ 20:14 వ్యభిచరంచకూడదు. నీ భర్తతో తప్ప పరపురుషులతో లైంగిక సంబంధం కలిగియుండటమే వ్యభిచారము. అయితే దేవుని బిడ్డలమైన మనం మన భర్తల యెడల నమ్మకంగా ఉండాలి. పెండ్లినాడు చేసిన ప్రమాణాన్ని మీరకైడదు. ఆరోజు (ఇతరులనెవ్వరిని ఆశింపక నా జీవితకాలమంతయు నీ యెడల నమ్మకంగా ఉందునని) ప్రమాణం చేశాం. ఒకసారి మన వివాహరోజు జ్ఞాపకం చేసుకుందాం. ఉదా: నేను నా భర్త ప్రతి సంవత్సరం మా పెండ్లిరోజున మేము చేసిన ప్రమాణాల్ని జ్ఞాపకం చేసుకొని ఆ ప్రమాణాలు జీవితాంతం నిలబెట్టుకోవాలి అని ఒకరి యెడల ఒకరం నమ్మకంగా ఉండాలి అని ప్రార్ధన చేసుకుంటాం. ప్రభువు సహాయంకోరుతాం. ఆదికాండం 39:7 పోతిఫరు భార్య తన భర్త ఇంట్లోలేని సమయంలో పరపురుషుని (యేసేపు) ను మోహించింది. పరపుషుని మనస్సులో మోహించడం కూడా వ్యభిచరించటమేనని యేసుప్రభువు చెప్పారు. మత్త 5:8 కాబట్టి మనం లైంగిక పరిశుద్ధతను కలిగి ఉండాలి. శోధించబడే వ్యక్తులరు ఆ ప్రదేశానికి దూరంగా ఉండాలి. లైంగిక విషయంలో మాత్రమేకాక ఆయన మనకిచ్చిన డబ్బు విషయంలో కూడా నమ్మకంగా ఉండాలి.

ఈ విధంగా ఒక స్త్రీ తన భర్త యెడల మంచి ప్రవర్తన కలిగియుండుట ద్వారా సంతోషకరమైన క్రైస్తవ కుటుంబాన్ని కలిగి వుంటుంది.

(ప్రసంగ సహోకారి సౌజన్యంతో)


**క్రైస్తవనాడు**

**ప్రకటనదారులకు మరియు చందాదారులకు**

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

ఫోన్స్: 9346960601, 9490266640, 9292006116

మీ మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్ధసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. కాని ఒక్కోసారి వీలుపడట్లేదు. కాబట్టి మీ ప్రకటనల వివరాలు మాకు ఈమెయిల్ లో పంపితే ప్రచురించగలం.ప్రకటించబడిన రేటు క్రింది ఇవ్వబడిన బ్యాంక్ అకౌంట్లో జమచేసి ఫోన్ చేయగలరు. చందాదారులు చందాలను అలాగే జమచేయవచ్చు. లేదా మీ సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపి సహకరించాలని మనవి. ICICI BANK, CURRENT ACCOUNT NO.: 631605 008664. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్ధారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో **ఉచితంగా** ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా : రూ. 200/-* అర్ధసంవత్సర చందా : రూ. 100/-*


*Address : Editor, **CHRISTAVANAADU,** 4-122, Sundar Nagar, Adarshnagar, Visakhapatnam-530 040.*
*Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513*

*ఉచితంగా శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

క్రైస్తవనాడు ఏజెంట్‌నని ఎవరైనా వస్తే పైన ఇవ్వబడిన నెంబర్లకు సంప్రదించాలని మనవి.

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు
★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంధమైన బైబిల్లోవి

## పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యత - యేసుక్రీస్తు

**క్రైస్తవనాడును ఆదరిస్తూ, సహకరిస్తూ, ప్రోత్సహిస్తున్న మీ అందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు**

**క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు**

**ఇప్పటికీ చందాలు పంపనివారికి చందాలు పంపమని తెలియజేస్తున్నాం. వద్దనుకొనువారు మాకు తెలియజేయండి!**

## ★ వారు తమ కొరకు వంకర త్రోవలు కల్పించుకొనుచున్నారు

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 3 సంచిక : 4 1-15 అక్టోబర్, 2008

# ఎవరు దరిద్రులు?!

లోకంలో ఆహారం, బట్ట, నీడ లేని వారే దరిద్రులని అనేకులు తలంచుట పరిపాటి. ప్రభుత్వం కూడా అనేక పథకాలతో బీదరికాన్ని రూపుమాపాలని తనవంతు ప్రయత్నం తను చేస్తుంది. ఈ విషయంలో మన రాష్ట్రప్రభుత్వం ఎంతైనా అభినందించదగినదే. బీదల్నే దరిద్రులుగా భావిస్తున్నవారెందరో. వారికంటే రోడ్లంట, స్టేషన్లలోను అడుక్కుంటున్నవారు మరీదరిద్రులని తలుస్తాం. అయితే వారు ఏమీ లేని దరిద్రులు. శారీరిక దరిద్రులు.అట్టివారిని ఆప్యాయంగా పలుకరించి సహకరించుటే మానవత్వం. లోకంలో గొప్పోళ్లం అనుకున్నవారెందరో హృదయంలో ఆత్మీయ దరిద్రత గలవారిగా కనబడ్తారు! తమకున్న దానిలో కొంచెమైనా తమ తరంలో అవసరత కలిగిన వారికిస్తూ ప్రేమను కనబర్చువారి శాతం బహు స్వల్పమేనన్నది లోకవిధితమే. కొందరు ధనవంతులేమో అన్నీ ఉన్నాయని చెప్తూనే మానసికంగా అశాంతిని పొందుతునట్లు వింటుంటాం. ఇంకొందరిదేమో తాము వండుకున్నవే తినలేని పరిస్థితి. తింటే మరణానికి దగ్గరైనట్లే. రుచిలేని కూరలే వారికి శరణ్యం. ఇలా చెప్పుకొంటూ పోతే ఇటువంటి ఉదాహరణలు కోకొల్లలు. ఐశ్వర్యమంటే ధనమొక్కటేనా? కాదుసుమా! ధనసంపాదనలో పడి ఎందరో తమ యవ్వనాన్ని దానికి తగ్గట్టుగా అనుభవించలేక పోతున్నారు. కొంత స్థిరపడిన తర్వాత అనుభవించవచ్చులే అని ధనవ్యామోహంలో మునిగిపోతున్నారు. ఏవయసులో ముచ్చట ఆ వయసులో జరగాలన్నది మనం చిననాటి నుండి వింటున్నదే. ఆచరించుటకు ఆమాటలు అక్కరకు రావట్లేదన్నది అనేకుల జీవితంలో నిజం. జీవితం ఒక్కసారే. దాన్ని దాన్లానే గడపాలి. మనమేది చేయుట బిడ్డలు చూస్తారో ఆబిడ్డలు అదే చేస్తారు. మనం హాయిగా ఏకాలానికి తగ్గట్లు ఆకాలంలో బ్రతుకు సాగిస్తే దాన్నే మన బిడ్డలు అనుసరిస్తారు. మన బ్రతుకు కాలంలోనే ఎంత సంపాదించామన్నది కాకుండా మనతరానికి మనమేమి చేసామన్నది ఆలోచించుట అవశ్యం. మనమలా చేస్తే అదే ఒరవడి మనకుటుంబాలు అనుసరిస్తాయనుటలో సందేహం లేదు. ఈ లోకంలోకి వస్తూ ఏమీ తేవట్లే. వెళ్ళేటప్పుడు తీసుకు వెళ్లాల్సింది ఎంతో ఉందంటోంది ఆధ్యాత్మిక చింతన. మనజ్ఞాపకాల్ని తర్వాత తరం వారికి గుర్తుగా ఉంచకపోతే మన బ్రతుక్కి ఈలోకంలో అర్ధం పరమార్ధం ఉందంటారా? మన జ్ఞాపకాల్ని కొన్నాళ్లైనా లోకంలో కనబడేట్లు మన తరమువారికైనా వీలునుబట్టి సహకరిద్దాం. వీలు ఉండట్లేదు అనకండి సుమా! వీలు కల్పించుకొని చేసేదే మనస్సుకి శాంతినిస్తుంది. మనకి గుర్తింపునిస్తుందని మరువకండి. మనం రోజూ దేవుణ్ని అడుగుతూనే ఉంటాము ఆయనిస్తారు కాబట్టి. మరి మనల్ని కూడా అడిగే వాళ్ళుంటే వారికి మనమిస్తుంటే మనజన్మ కూడా ఎంత ధన్యమైనటో!. అలా ఇచ్చుటే దేవుని స్వారూప్యత ఏమంటారు?!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై.క.

ఎడిటర్‌కు వ్రాయాలంటే :
Y.KANAKA RAJU
POST BOX - 1635,
AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

కార్యాలయానికి వ్రాయాలంటే:
CHRISTAVANAADU
POST BOX - 405,
WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

ప్రార్ధనలతో, చందాలతో క్రైస్తవనాడును బలపర్చండి

క్రైస్తవనాడుకు చందాలు పంపి ప్రోత్సహించండి, పొందండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట...

బైబిల్ × సైన్స్ 35

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

సేకరణ, వివరణ : వై.ఎల్.రవిరాజు

★ వర్షమునకు తండ్రియున్నాడా? మంచుబిందువులను పుట్టించువాడెవడు? మంచుగడ్డ యెవని గర్భములోనుండి వచ్చును? ఆకాశమునుండి దిగు మంచును ఎవడు పుట్టించును? జలములు రాతివలె గడ్డకట్టును; అగాధజలముల ముఖము గట్టిపరచబడును.

*(గతసంచిక తరువాయి....)*

మరి అంత చలిలో, మంచు కింద నీళ్ళు ఎలా ఉన్నాయి?

భూగర్భంలో ఉండే వేడిమి, వాతావరణంలోకి తప్పించుకుపోకుండా పైన ఉన్న మంచే ఒక దుప్పటిలాగా నిరోధించడం ఒక కారణం. అలాగే అంత మంచు కలిగించే ఒత్తిడికి నీటి ఘనీభవనస్థానం తగ్గిపోవడం కూడా ఒక కారణం. ఈ నదులు, సరస్సులలో నీటి ప్రవాహం హెచ్చుతూ, తగ్గుతూ ఉంటుంది. ఆ నీరంతా అంటార్కిటికా చుట్టూ ఉండే దక్షిణ మహా సముద్రంలోకి చేరుతూ ఉంటుంది. వీటిలో వోస్తోక్ అని పేరు పెట్టిన ఒక సరస్సయితే ప్రపంచంలోకెల్లా అతి పెద్దది. 225 కిలోమీటర్ల పొడవు, 48 కిలోమీటర్ల వెడల్పుతో ఉండే దీని లోతు 3000 అడుగులు ఉంటుంది. ఈ నదులు, సరస్సులన్నీ కూడా కొన్ని లక్షల సంవత్సరాలుగా మంచు పొరల కిందే ఉండిపోయాయి. అయినా వీటిలో కొన్ని సూక్ష్మజీవులను కనుగొన్నారు. వీటికి సూర్యరశ్మి అందదు కాబట్టి రసాయనాలు, మినరల్స్ మీద ఆధారపడి జీవించడాన్ని అలవాటు చేసుకున్నాయి. వీటిని



పరిశీలించడం ద్వారా మార్స్, జూపిటర్‌లాంటి గ్రహాల్లో ఉన్న మంచులో ఉండగలిగే జీవులపైన, భూమి మీద జీవం ఎలా ఆవిర్భవించిందనే అంశంపైన, అవగాహన కలుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే భూతాపం (గ్లోబర్ వార్మింగ్), ప్రపంచవ్యాప్తంగా సముద్రమట్టాలపై ఏర్పడే ప్రభావాలు లాంటి విషయాలను కూడా కొత్త కోణంలో పరిశీలించవచ్చని చెబుతున్నారు.

### అంటార్కిటిక గూర్చి ఆశ్చర్యం కల్గించే సంగతులు


ప్రపంచంలో అయిదో పెద్ద ఖండమైన అంటార్కిటికా సంగతులన్నీ వింతగానే ఉంటాయి.

- భూమి మొత్తం మీద వుండే మంచులో 90 శాతం, మంచి నీటిలో 70 శాతం ఇక్కడే ఉన్నాయి!
- అంటార్కిటికాలో ఉన్న మంచంతా కలిగిపోతే ప్రపంచవ్యాప్తంగా అన్ని సముద్రాల మట్టాలు 200 అడుగుల ఎత్తు పెరిగిపోతాయి!

(వచ్చే సంచికలో...)

సేకరణ, వివరణ : వై.ఎల్.రవిరాజు

క్రైస్తవనాడు యాజమాన్యం నుండి మరో అక్షర దైవోపదేశ, సమసమాజ వార్తా మణిహారం.
తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచే రూపకల్పనతో రాబోతున్న అమూల్య మాసపత్రిక




ప్రార్థించండి ! ప్రోత్సహించండి !! దైవ 'ఆశీర్వాదం' పొందండి !!!

మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా అనేక జిల్లాల్లో ప్రకటించబడుతున్నాయి! గమనించండి.

మీ సంఘాలలో చేయు సువార్త, సేవాకార్యక్రమాల వివరాలు మాకు పంపి, 'క్రైస్తవనాడు'ద్వారా అందరికీ తెలియునట్లు ప్రకటించండి. మరనేకులు అలా చేయుటకు పురిగొల్పువారిలో మీరు పాలివారవండి.

ఫోన్ : 9346960601, 9490266640, 9292006116

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి....)

## భౌతికమైన దాడి

సైతాను విశ్వాసిని ప్రార్థన చెయ్యనియ్యకుండా, చెయ్యలేక పోతే వాడు ప్రార్థనా జీవితాన్ని కష్టతరం చేసుకుంటూ పోతాడు. భయంకరమైన ఒంటరితనం, దేవునితో సంపూర్ణమైన యెడబాటు, తన జీవితంలో ప్రవేశించి నట్లుగా ప్రార్థన యోధుడు తికమక పడతాడు. అతనిని దేవుడు ఎక్కడో ఉంచినట్లుగా, అతని నుండి దేవుడు వెళ్ళిపోయినట్లుగా అన్పిస్తుంది. అది దుష్టుని నుండి వచ్చిన ఆలోచన. సైతాను మనల్ని ఆటంక పరచి పూర్ణులుగా తయారవుతారన్న పరిశుద్ధులకు కూడ ప్రార్థనా జీవితపు ఆటంకాలు కలుగజేస్తాడు. ఈ కోణంలో కూడ మనం సైతాను దాడుల్ని త్రిప్పి కొట్టగలగాలి. ఆ సమయంలో మనం పెద్దగా ప్రార్థించడం, అరుస్తూ ప్రార్థించడం మంచిది. బైబిల్‌లో ఉన్న ఎన్నడు మారని, దేవుని సన్నిధిని గూర్చిన మాటలు సైతానుకు గుర్తు చేయండి. - "ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను'' - (మత్తయి 28:20) ఈ వాక్యమును మీకు మీరే చెప్పుకొని ఆయన సన్నిధి మీతో ఉన్నదని తెలిసికోండి. దేవా నీ తాకిడి నాకు కావాలి అని లేఖన ఉచ్చారణ ద్వారా దేవునికి తెలియ జేయండి. లేఖనాన్ని ఉచ్చరించడం ద్వారా అపవాది ఓడిపోతాడని సైతానుకు తెలియజేయండి. తిరిగి ప్రార్థించడం మొదలు పెట్టండి.

చాలా విశ్రాంతి తీసుకున్నా కూడ ఎంతో అలసటగా ఉన్నట్లు, నీ మనస్సు ఏమీ బాగోనట్లు, కారణం లేకుండానే నిస్పత్తువగా ఉన్నట్లు, ప్రార్థన చేయడానికి కావలసిన మానసిక స్థితి నీకు లేకుండా చేయడాఇనికి నీ బౌతిక శరీరం మీద వాడు దాడి చేస్తాడు. మోకరించగానే అదే పనిగా ఫోను బిగ్గరగా మ్రోగుతుంటుంది. మంచి నడిపింపులోనికి వెళ్ళగానే విశ్వాసులు తలుపులు కొడతారు, ముఖ్యమైన పని మర్చిపోయానే! అది చేయకపోతే ఇబ్బందేనే!! అనే ఆలోచన కలుగ జేస్తాడు. ఇంకేమి ప్రార్థన చేస్తావు ఇంక చాలు అంటాడు. ఇక రాత్రికి మత్తుమందు తాగినంత నిద్రను కలుగజేస్తాడు.

ఇవన్నీ సాతాను కుయుక్తులని మనం గ్రహించాలి. అలసటను మనం వ్యతిరేకించాలి. పైకి క్రిందకు గెంతటం కొంతవరకు సహాయం చేస్తుంది. దీనివలన నిద్ర కూడా ఆపుకోగలం. మన మనస్సు మీద మనం విజయం సాధించాలి. ప్రభువు యొద్ద మనం శాంతిని పొందుకోవాలి. ఎందుకనగా దేవుడు మనకు శాంతిని ఒక వాగ్దానంగా ఇచ్చియున్నాడు. - "శాంతి మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను. నా శాంతినే మీకనుగ్రహించుచున్నాను లోకమిచ్చునట్లుగా మీకనుగ్రహించుట లేదు'' - (యోహాను 14:27). ప్రార్థించే సమయంలో మన ఇంటికి ఎవరైన వస్తే మనం మర్యాదగా దృఢంగా అది మన ప్రార్థనా సమయం అని చెప్పాలి. వారిని కొంచెం సేపు కూర్చోమని చెప్పాలి. లేక మరొకసారి రమ్మని చెప్పాలి. కాని అలా చెప్పడం భావ్యంగా ఉంటుందా. అయితే మీరే నిర్ణయించండి. ఎందుకనగా దేవునిని ఆగమనడం, దేవునినిన పంపివేయడం దీనికన్నా ఇంకా బాధాకరమైనది. ఇంకా మూర్కమైన ప్రక్రియ. మనం నిలకడగా మెలకువగా ఉండి ప్రార్థనా సమయాన్ని వాయిదా వెయ్యకూడదు. మరియు ప్రార్థనా సమయం ఆపలేని మరియు ఆగలేని విషయం.

## శత్రువు ద్వారా సంపూర్ణ దాడి

సైతాను యోబు మీద చేసిన సంపూర్ణ దాడి ఎంతో బోధపరిచేదిగా

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

ఉంది. ఒక దినం సాతాను యోబు బిడ్డలను, ఆస్తి నంతటిని తీసుకున్నాడు. ఆ తరువాడ ఆరోగ్యం మీద దెబ్బతీస్తాడు. ఒక్కసారే అన్ని వైపుల నుండి దాడి జరిగించాడు. ఇది బలవంతంగా లొంగదీసుకొనే విధానం. సైతాను ఇప్పుడు కూడ ప్రార్థించే పరిశుద్ధుల మీద ఇలా చేయడానికి ఇష్టపడతాడు. అయితే ఇలాంటి పరిస్థితిని మనం ఎలా అధిగమించాలి? ఎటువంటి పరిస్థితి ఎదురైనా నిలకడగా ప్రార్థనలో ఉండుటయే సులువైన మార్గము.

అయితే సైతాను మీద మనం దాడి చెయ్యడం వలన అత్యుత్తమమైన ఫలితం పొందుతాము. ఐగుప్తు ఇశ్రాయేలు మధ్య జరిగిన 6 దినముల యుద్ధంలో ఐగుప్తు దేశమునకు ఇశ్రాయేలు దేశాన్ని సంపూర్ణంగా నేల మట్టం చేసే యుద్ధ విమానాలు కలవు కాని ఇశ్రాయేలు దేశమే గెలిచింది. ఎలా? ఎలాగనగా ఐగుప్తియుల విమానములు తమ మీదకు దాడికి రాక మునుపే ఐగుప్తు విమానాశ్రయం లోనే వారి విమానాలను నాశనం చేసింది.

నేను నా సంపూర్ణ హృదయంతో మరియు నాకున్న కొంచెం అనుభవంతో నిమ్మిందేమిటంటే సైతానుని ముందే ఎదురుదెబ్బ తీయం విశ్వాసికి సురక్షితమైన పద్ధతి. సైతానుని



బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

అతడి పరిధిలోనే అతడిని ఓడించి విశ్వాసి విజేయుడవ్వాలి.

## విశ్వాసి యొక్క విజయమార్గము

ఇప్పటి వరకు మనము విశ్వాసి, ప్రార్థనా విశ్వాసాల ద్వారా సైతాన్ని ఎలా ఎదిరించాలి చూసాము. అయితే మనం చూసిన ఉదాహరణలో సైతాను విశ్వాసి ప్రార్థనా జీవితం మీద దాడి చేయడం, తద్వారా విశ్వాసి సైతాన్ని ఎదుర్కోవటం చూసాము. కాని ఇటువంటి యుద్ధం అతి ప్రమాదకరమైనది. ఎందుకనగా కొన్ని యుద్ధాలలో సైతాను అంతిమ విజయం పొందవచ్చు. మనం ఇంతకుముందు చెప్పుకున్నట్లు సైతాను స్థావరం లోనే అతనిని ఓడించి విజయం సాధించాలి. ఖచ్చితంగా విజయం సాధించడానికి ఇది తప్ప వేరే మార్గం లేదు.

(ఇంకావుంది)

# కొనసాగిన యేసేపు యొక్క విధేయత

**వాక్య భాగం : మత్తయి సువార్త 2:21** బ్రదర్ కెప్టెన్ ఎమ్.హెచ్. చిత్రాంజన్

అప్పుడతడు లేచి శిశువును తల్లిని తోడ్కొని ఇశ్రాయేలు దేశమునకు వచ్చెను. మొట్ట మొదటి నుండి (ప్రారంభం నుండి) దేవుడు యేసేపుతో ఎన్నో విషయాలను గురించి మాట్లాడుచుండెను. దేవుడు చెప్పిన వాటన్నిటికి యేసేపు విధేయత చూపించ వలెనని దేవుడు ఆశించెను. దేవుడు అటువంటి విధేయతనే మన దగ్గర నుండి కోరుచున్నాడు. ప్రస్తుత ప్రపంచంలో విశ్వాసులలో అనేకులు దేవునికి విధేయత చూపించుటకు చాలా కష్టపడుచున్నారు. నీవు కూడా అదే పరిస్థితిలో ఉఆన్నవా? నీవు దేవునికి విధేయత చూపించలేకపోయినట్లయితే నిన్ను నీవు మార్చుకొన లేవు. నీ బట్టి నీవు మారలేవు. దేవుడొక్కడే నీలో నిజమైన మార్పు తీసుకొని రాగలడు. నీవు ఈ సంవత్సరం ప్రారంభదినాలలో ఉన్నావు. ఒకవేళ నీవు దేవునికి విధేయత చూపించ కుండా గత సంవత్సర మంతయు పాడు చేసుకుని ఉన్నావేమో, వచ్చే దినాలలో అనగా ఈ సంవత్సరంలో దేవుడు చూపే సంవత్సరంగా ఉండేటట్లు నీవు దేవునికి విధేయుడగునట్లు దేవుని సహాయమును వేడుకొనుము. నిశ్చయముగా దేవుడు నీకు తన కృపను అనుగ్రహించి నీవు దేవునికి విధేయుడవునట్లు చేయును. విధేయత అంత సులభమైనది కాదు. అది మన హృదయములను భాద భరితము చేసి మనలను దుఃఖించునట్లు చేయును. నిజమైన సంతోషము దేవునికి విధేయులము అయినప్పుడే లభించును. ఈ సంతోషము పొందగలిగేటట్లు ఈ సంవత్సరము యొక్క ప్రారంభ దినాలలో ఒక తీర్మాణము చేయుము. రాబోవు దినాలలో నీ కృపను అనుగ్రహించి నీకు విధేయుడనై ఉండేటట్లు సహాయముచేయమని దేవుని ప్రార్థించెదము.

ఈ మాసపు ఆలోచన : విధేయుత నిన్ను దేవునికి సన్నిహితముగా చేయును. అవిధేయత నిన్ను దేవునికి దూరముగా చేయును.

# పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యత - యేసుక్రీస్తు

క్రైస్తవనాడును ఆదరిస్తూ, సహకరిస్తూ, ప్రోత్సహిస్తున్న మీ అందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు

క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు

ఇప్పటికీ చందాలు పంపనివారికి చందాలు పంపమని తెలియజేస్తున్నాం. వద్దనుకొనువారు మాకు తెలియజేయండి!

# దైవారాధన

వేదవాణి సౌజన్యంతో...

బ్రదర్ జాషువా గూటం
చర్చ్ ఆఫ్ క్రైస్ట్, కాకినాడ

మన ఆరాధన యధార్థముగ నుండుటకు దేవునితో మనము సరియైన సంబంధమును కలిగియుండవలెను. "ప్రభువు కన్నులు నీతిమంతులమీదను, ఆయన చెవులు వారి ప్రార్థనలవైపునను వున్నవిగాని, ప్రభువు ముఖము కీడు చేయువారికి విరోధముగా ఉన్నది'' (1 పేతురు 3:12). "మరియు మన మాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక మనమేమి అడిగినను అది ఆయన వలన మనకు దొరకును'' అని దేవుని వాక్యము చెప్పుచున్నది (1 యోహాను 3:22)

ఆరాధన చేయునప్పుడు మనము సరియైన మనస్తత్వము కలిగి ఆరాధింపవలెను. అందువలన పౌలు ఇట్లనుచున్నాడు: "కొబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును, మనస్సు తోను పాడుదును'' (1 కొరింధి 14:15). "మరియు మాటచేతగాని, క్రియచేత గాని మీరేమి చేసినను, ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడు'' (కొలస్స 3:17).

ఆరాధన చేయునప్పుడు, అందలి క్రియలు సరియైనవి, అనగా దేవుడు కోరినట్టివి అయి యుండవలెను. ఆరాధనలో దేవుని మనము కీర్తనలతోను, ఆత్మసంబంధమైన పద్యములతోను స్తుతించవలెనని కోరుచున్నాడు. ఆయన కోరిన స్వరగానమునే మనము అర్పించవలెను గాని యాంత్రిక వాయిద్యములను కాదు (కొలస్స 3:16). ప్రార్థన చేయుమని ఆయన కోరుచున్నాడు. వాక్యమును బోధించుట, ప్రభురాత్రి భోజనమును ప్రతి ఆదివారమున జరిగించుట, కానుకల నిచ్చుట గూడ ప్రతి ఆదివారమున జరుగవలెనని ఆయన గ్రంధము ద్వారా మనలను హెచ్చరించుచున్నాడు. ఇట్టి క్రియలను సత్యముతోను, ఆత్మతోను చేసిన యెడల మనము దేవుని కర్పించు ఆరాధన యధార్థమైనదై ఆయనకు ప్రతికరముగా నుండును (అపో.కా.2:42; 1 కొరింధి 16:1-2).

మనము చేయు ఆరాధన అంతయును ఆయన సంఘము ద్వారా చేయవలెను; "క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతములు సదాకాలము మహిమ కలుగును గాక'' (ఎఫెసీ 3:21). నీవు ఆయనను ప్రతికరముగా ఆరాధించవలెననిన రక్షణపొందుట అత్యవసరము. రక్షింపబడినవారి నందరినీ ప్రభువు తన సంఘముతో చేర్చుకొనును. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును. గనుక నీవు యేసునందు విశ్వాసముంచి, నీ పాపముల విషయమై మార్పునొంది, క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుటకు తడవు చేయవద్దు. ఆయన ఇచ్చు ఉచిత రక్షణను ఈనాడే తప్పక నీవు అంగీకరించుదువు అని నా విశ్వాసము (అపో. కా. 2:47; మార్కు 16:16; అపో. కా. 22:16).

## నాలుగు రకములైన ఆరాధన

దేవుని మనము ఆరాధించునప్పుడు ఆయన వాక్యము చొప్పుననే ఆరాధించవలెనని తెలిసికొంటిమి. ఆరాధన చేయునప్పుడు మన ఆరాధనామూర్తి నిజదేవుడై యుండవలెనని, మన మనస్తత్వము సరియైనదై యుండవలెనని కూడా ఇదివరకు మనము తెలిసికొని యున్నాము. అట్లుకానియెడల మనము దేవునికి చేయు ఆరాధన యంతయును ప్రయోజనం శూన్యమగును. దేవుని ఆరాధనచేయుటలో నిమగ్నులైన మానవులు ఈనాడు ప్రపంచమందు ఉన్నారు. అయితే వారందరి ఆరాధన దేవునికి ఇష్టపూర్వకమైనదికాదు అని దైవ గ్రంధమువలన మనము గ్రహించుకొనవచ్చును. ఈనాడు మానవులు దేవునికి చేయు ఆరాధన కనీసము 4 రకములుగా నున్నది. క్రొత్త నిబంధన గ్రంధమును బట్టి మనము ఒక్కొక్క దానిని పరిశీలించుదుము.

మొదటిది వ్యర్ధారాధన: నేడు క్రైస్తవులమని చెప్పుకొనుచు దేవుని ఆరాధించువారిలో ఎక్కువమంది చేయు ఆరాధన వ్యర్థమైనది. మత్తయి వ్రాసిన సువార్త 15వ అధ్యాయము, 7వ వచనము నుండి 9వ వచనము వరకు మనము చదివిన యెడల, యేసు ఇట్లనుచున్నాడు: "ఈ ప్రజలు తన పెదవులతో నన్ను ఘనపరచుదురుగాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు.''

(ఇంకావుంది)

**★ నీ బలుల విషయమై నేను నిన్ను గద్దించుట లేదు**



# అమాయక క్రైస్తవులపై హింస అన్యాయం! కాదనగలవారెవరు?!

**మిమ్మును, చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నాడని అనుకొను కాలము వచ్చుచున్నది. వారు తండ్రినిని (దేవుని) నన్నును తెలిసికొనలేదు గనుక ఈలాగు చేయుదురు - యేసుక్రీస్తు.**

*సాటి భారతీయులకు,*

మనం ముందుగా లోకంలో దృష్టిలో భారతీయులం.చిన్నిప్పటినుండి భారతీయులు నాసోదర సోదరీమణులనే నేర్చుకున్నాం. కుల,మతాల ప్రాతిపదికనే చదువుకున్నను ఒకే జెండాకు వందనం చేసాం. ఒకే జాతీయగీతం పాడుకున్నాం. భారతదేశం నామాతృభూమనే నేర్చుకున్నాం. స్కూళ్ళలో, కాలేజీల్లో ఒకే డ్రస్సుకూడా వాడి మనమంతా ఒక్కటే అన్పించుకుంటూనే పెరిగాం. ఆయా స్కూళ్ళ యూనిఫాంలలో అందర్లో మనల్ని గుర్తించడానికి మన తల్లిదండ్రుల వెదుకులాట మనమింకా మర్చిపోలేం. అప్పట్లో మనం శ్రీనివాస్, యాసీన్, అబ్రహాము అని సంతోషంగా ఒకర్నొకరు అప్యాయంగా పిలుచుకున్నాం. ఏ బేధాలు లేకుండా గడిపాం. అప్పుడామత భేదాలు మనకసలు తెలియనివి. అప్పట్లో మనందరివి వికసించి గుభాళించవలసిన హృదయాలు. అవన్నీ అప్పుడే మరచిపోయినవారే ఈ మారణకాండలకు ఒడిగట్టగలరు. అప్పట్లో తెలియని మతబేధాలు ఇప్పుడెవరు నేర్పుతున్నారు? ఎందుకు నేర్పుతున్నారు? వాటి ద్వారా జరిగే పర్యవసానం ఏంటి? ఒక సారి ఆలోచించండి! దేశంలో మత స్వాతంత్ర్యం ఉంది. ఎవరికి నచ్చిన మతాన్ని వారనుసరిస్తారు. రాజ్యాంగాన్ని బట్టి అలా మతాన్ని మార్చుకొనుట నేరమని చెప్పలేరు. కాబట్టి దేశంలో ఉంటూ దేశసార్వభౌమత్వాన్ని గౌరవించకపోతే ఎలా?! చిన్నప్పటి నుండి యుక్తవయసు వచ్చేవరకు నేర్చుకొన్న చదువు వారికేం నేర్పినట్లు? వారేం నేర్చుకొన్నట్లు? నేడు ఎవ్వరో అర్థం పర్థంలేని సిద్ధాంతాలతో వచ్చి మత విద్వేషాన్ని ఎగ్గొడితే వారికి తలొగ్గడమేనా? సిద్ధాంతాలేవైనా మనిషిని సక్రమ మార్గంలో నడపాలేగాని వక్రమార్గాల్లో కాదు. పైన చెప్పినట్లు స్కూల్లో చదివిన బాల్యమిత్రుడైన అబ్రహామును శ్రీనివాస్ నేడు ద్వేషంతో చంపగలడా? కనీసం కొట్టగలడా. కొట్టనివ్వదు బాల్య స్నేహం. నేడు ఒరిస్సాలోను, కర్ణాటకలోను ఇతర ప్రాంతాల్లో ఉన్న క్రైస్తవులు అలాంటి అబ్రహములుకాదా? ఒకసారి ఆలోచించాలి! వారూ తమతో కలసి మెలసి జీవించినవారు కారా? ఎక్కడో ఎవరికో ఎందుకో ఏదో జరిగిందని విచక్షణారహితంగా సాటిమానవుల్ని హింసించదగునా? క్రైస్తవులు కనీసం సాటి మానవులైనాకారా? ఎక్కడేం జరిగినా అందున్న నిజానిజాలు వివేచించనవుసరం లేదా? క్రైస్తవులుగా మారిన వారు ఎక్కడైనా ఎదుటివార్ని హింసించినట్లు కనబడుట బహుకష్టం. హింసించుటకే "మనస్సాప్పని" వారు చంపగలరా? ఆలోచించాలి. క్రైస్తవుల్లో నూటికి 99 శాతం ఈకోవకు చెందినవారే. మనదసలే ఆథ్యాత్మికంగా బలంగా ఉన్నదేశం. అటువంటి దేశంలో క్రైస్తవులైన వారు అసలే ఎవర్నీ ఏమీ అనరు అని వారి జీవితాల్ని దగ్గర్నుండి గమనించేవారు ఎవరైనా చాలా సుళువుగా తెలుసుకోగలరు. కావాలంటే పరీక్షించుకోవచ్చు. అపుడు మీకే నిజానిజాలు తెలుస్తాయి. ప్రభువును, ఆయన మానవాళికై చేసిన రక్షణాబోధను విని పరీక్షించి, తమ జీవితాల్లో దాన్ని అన్వర్తించుకొని మనస్సు ఆయనమార్గం వైపు మార్చుకొన్న వారే క్రైస్తవులుగా పిలవబడుతున్నారు. వారి జీవితాల్లో కల్గిన మార్పును స్పష్టంగా లోకం చూడగలదు. లోకంలో వారు క్రీస్తుకు సాక్షులు. క్రీస్తును అంగీకరించక మునుపు జీవితానికి, అంగీకరించిన తర్వాత జీవితానికి గల వ్యత్యాసాన్ని లోకం సులువుగా గుర్తించగలదు. దేవుని వలన, వాక్యం వలన పిలుబడి మారు మనస్సు పొంది యేసుక్రీస్తుకు సాక్షులైనవారే క్రైస్తవులని మీరు గుర్తించాలి. క్రీస్తును అంగీకరించిన ఎందరో దొంగలు, ఫ్యాక్షనిస్టులు, హంతకులు, మరెన్నో రకాల అక్రమమార్గాల్లో జీవించినవారు మార్పుచెందుట లోకవిదితమే! అలా వారు మార్పు చెంది తమలా మరెందర్నో మారమనుట తప్పెలా అవుతుంది? యేసుక్రీస్తు తన తదనంతరం తన శిష్యుల్ని ఆయనమార్గాన్ని గూర్చి ప్రకటించమన్నట్లు బైబిల్లో ఉంది. దాన్నే క్రైస్తవులు పాటిస్తున్నారు. క్రీస్తు మాటచొప్పున నేడు క్రైస్తవులు ఆయన మార్గాన్ని లోకానికి విశదపరుస్తున్నారు. అట్టి స్థితిలో శ్రమలొస్తాయని ప్రభువు ముందే చెప్పారన్న లేఖనమే పైన మీరు చదివింది. శ్రమలన్నవి రాక తప్పదు కాని అవి ఏమీ ఎరుగని దుష్టులనుండైతే పర్వాలేదు. సిద్ధాంతాలను అనుసరిస్తూ వాటిని అమలుచేస్తున్నామంటున్న వారివలన వస్తే ఎలా? సిద్ధాంతాలను అమలు పర్చువారు దుష్టత్వం నిండిన వారిగా మారొచ్చా? సిద్ధాంతాలను ఎవరైనా సామరస్యంగానే అమలు పర్చుకొనుటకు ప్రయత్నించాలి. అల్లర్లకు పాల్పడరాదు సుమా!

ఈ మధ్యకాలంలో జరిగిన అల్లర్లను భారతీయులెందరో ఖండించారు. వారందిరికి కృతజ్ఞతలు. అందరూ ఖండించే స్థితికి దేశం రావాలి. అదేమతమైనా, ఏమార్గమైనా, మరింకేదైనా సరే సాటి భారతీయుల్ని భారతీయులే చంపుట ఎంతవరకు న్యాయం? ఆలోచించాలి. నేడు అనేక కుటుంబాల్లో క్రైస్తవులుగా మారిన వారున్నారు. అంతెందుకు నేనే ఉన్నాను. నేను క్రైస్తవునిగా మారాను. నా అక్క, అన్న, స్నేహితులెందరో మారలేదు. ఇక్కడే ఇతర రాష్ట్రాల్లో జరిగినట్లు జరిగితే వారందరూ నన్ను నాకుటుంబాన్ని నాశనం చేయుటకు మా కుటుంబం పైకి దండెత్తి వస్తారా? రారు కదా! ఆలాగుననే లోకంలో అందరూ ఒకే కుటుంబీకులం అనుకుంటే ఇక మరణకాండలకు చోటెక్కడ? ఆలోచించాలి. నా కుటుంబీకులైనా నా స్నేహితులైనా నాలో కన్పడే మార్పునే ఇష్టపడతారు, ఇష్టపడాలి కూడా. మార్పుచెందుతూ అట్లాంటి వారెందర్నో మార్పు చెందించుటకు ప్రయత్నిస్తున్న క్రైస్తవుల "మంచి క్రియల్ని" ద్వేషింపతగునా? చెడ్డ క్రియలు చేసేవారిని ప్రభుత్వమే శిక్షిస్తుంది. మంచిని ఎవరు ద్వేషిస్తారు? మంచిని ద్వేషించే స్థాయికెళ్ళారంటే వారెలాంటి వారైయుంటారో నేను మీకు ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. లోకంలో భారతీయులకున్న అథ్యాత్మిక విలువలు అజరామరమైనవని మరువరాదు సుమా! వాటినలాగే కాపాడుతూ మంచిని పెంచి పోషిస్తూ కలసి మెలసి జీవించుట మేలు కదా. పాపులను పిలువచ్చితినని పలికిన యేసుమాటను బట్టి క్రైస్తవులైన అనేకులు మీ ఎదుట ఇప్పుడెటువంటి జీవితం గడుపుతున్నారో ఒక సారైనా పరీక్షించిచూడండి. ఇదే మీకందరికి నా విన్నపం. మార్పు కన్పడితే సహకరించండి! వారి మార్పుకు కారణాలేంటో ఆలోచించండి!! వీలున్నంతమట్టుకు ఇష్టపడితే ఆచరించండి!! యేసుక్రీస్తును అనుసరించుట కులం మారుట, జాతి మారుట, మతం మారుట, కాదని కేవలం మనసు మారుటేయని గుర్తించండి!! గ్రహించండి!! ఆదరించండి!!! తండ్రియైన దేవునిని బట్టి మనదంతా ఒకే కుటుంబం - అది జగమంత కుటుంబం; ఒకే కులం - లోకులం; ఒకే మతం - జనహితం, అందరికి సమ్మతం; ఒకే మార్గం - తిన్ననిదైన దేవుని మార్గం. నాస్తికులకు దేవుడంటే నప్పకపోయినా చెడు మార్గానున్నవారు మంచిగా మారాలనుటను వారూ సమర్ధించకమానరు. అది ఏ రూపంలో జరిగినా అందరికి అమోదమే. అదే దేవుని రూపాణా అయితే అభ్యంతరమెందుకు? మొత్తానికి మనిషి మనిషిలా బ్రతకాలి, మానవత్వం కనబర్చాలి. ఈ విషయంలో నిన్నువలె నీపొరుగు వానిని ప్రేమించాలన్న యేసుక్రీస్తు బోధ ఎంతైనా అనుసరణీయమే. అందరూ అనుసరిస్తే లోకంలో అశాంతికి, అభద్రతకు చోటెక్కడ? పరలోకాన్ని భూలోకంలోనే చూడగలం. అదే "దేవుని రాజ్యం". ఆ రాజ్యానికే మా ఆరాటం. మా బ్రతుకుపోరాటం. ఇది ముమ్మాటికి యధార్థం! అక్షర సత్యం!! మీ కొరకు మేం పార్థించుట నిజం. *మిమ్మును హింసించువారికొరకు ప్రార్థించుడి అన్న యేసు మాటలే మాకు శిరోధార్యం. మా కడమట్టుకు ఆచరణీయం.*

## సహోదరికి అనారోగ్యం! ప్రార్థించి సహకరించరూ!!

*(క్రైస్తవనాడు ప్రత్యేక ప్రతినిధి)*



పెదగంట్యాడ, గాజువాక : సిస్టర్ బాణాల చంద్రావతి క్రీస్తు సువార్తలో ప్రభువు ఆమెకు అప్పగించిన మేరలో వాడబడతున్నారు. ఈ మధ్య కాలంలో శారీరక ఆనారోగ్యంచే బాధపడుతున్నారు. ఆమె మరలా బలపడి సువార్తా పరిచర్యలో బలంగా వాడబడేట్లు అందరూ ప్రార్థించాలని, వీలున్నంత మట్టుకు సహకరించాలని ఆమెను ఆయా ప్రాంతాల్లో అభిమానించే వారందురూ కోరుతున్నారు. ఆమెకు ఊపిరితిత్తుల కేన్సర్. అందుకు తగిన సొమ్ము చేతిలో లేదాయె. ఆమెకు అవుసరమైన వైద్య సదుపాయాలు అందించగల దాతల కోసం వేచి ఉన్నారు. అంతటి అనారోగ్యంలోను సేవా పరిచర్య జరిగిస్తున్న ఆమె సంకల్పాన్ని చూచిన వారెవరైనా ప్రశంశించకుండా ఉండలేరు. ప్రభువు తగు సహాయం ఆమెకు దయచేయాలని కోరుతున్నాం. సహాయం ఆమెకు దయచేయాలని కోరుతున్నాం. సహాయంచేయ ఉద్దేశం ఉన్నవారెవరైనా ఈ అడ్రసుకు తమ సహాయం పంపవలెనని అభ్యర్థన. డోర్ నెం : **14-16-19/1**, నేతాజీ కోలనీ, పెదగంట్యాడ మండలం, విశాఖ-**44**, సెల్ : **99663 60264.**

*ఈమె విషయంలో చొరవచూపి "క్రైస్తవనాడు" దృష్టికి తీసుకొచ్చి ప్రకటింపజేసిన స్థానిక "క్రీస్తు సమాజం" కాపరి బ్రదర్ కె.యు.యం. ఆచారి ఎంతైనా అభినందనీయులే!*

**దాతలెవరైనా సిస్టర్ చంద్రావతి విషయమై సహకరించుటకు, మరిన్ని వివరాలకై బ్రదర్ కె.యు.యం.ఆచారిని 9247584184 కూడా సంప్రదించవచ్చు.**

## పాస్టర్ ముసుగులో మోసగాడు



ఇతడెక్కడ కనబడినా దగ్గర్లోనున్న పోలీసు వారికి అప్పగించండి. క్రైస్తవనాడుకు తెలియపర్చండి. ఇతగాడి విషయమై విశాఖలో పోలీసు దృష్టికి తీసుకెళ్ళడమైనది.

(పూర్తి వివరాలు 1-15 మే క్రైస్తవనాడు సంచికలో ఇవ్వబడ్డాయి)

## తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**

### సైన్స్

- పెద్ద ఎత్తున చేపలు పెంచడాన్ని "చేపల సంవర్ధనం లేదామత్స్య సంవర్ధనం" అంటారు.
- ఎలక్ట్రిక్ స్టవ్‌లోని ముఖ్యమైన భాగం ఫిలిమెంటు.
- ఫిలమెంటును పోర్సలిన్ అనే విద్యుద్బంధకపు పీఠంపై అమరుస్తారు.
- విద్యుచ్ఛాలక బలంను "వోల్టులలో"8 తో కొలుస్తారు.
- విధ్యుత్ కరపవాహం ఎలా జరుగుతుందంటే "ఎక్కువ పొటిన్సియల్ నుండి తక్కువ పొటిన్స్యయల్‌కు".
- "విధ్యుత్‌వాహక " పదార్ధాలగుండ విధ్యుత్ ప్రవహిస్తుంది.

### రాజ్యాంగం

- ఐక్యరాజ్యసమితిఆవిర్భావానికి సంబంధించిన సమవేశాల్లో అత్యంత కీలకమైనది అట్లాంటిక్ చార్టర్ (1941)
- ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యాలయం న్యూయార్క్‌లోఉంది.
- అమెరికా రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 1789 మార్చి 4.
- సహజహక్కుల సిద్దాంతాన్ని ప్రతిపాదించింది థామస్‌హాబ్స్.
- సోషల్ కాంట్రాక్ట్ గ్రంథకర్త రూసో.
- అంతర్జాతీయ న్యాయశాస్త్ర పితామహుడు హ్యూగోగ్రోషయన్.
- ప్రజాస్వామ్యాన్ని మూకపాలనగా అభివర్ణించింది అరిస్టాటిల్.

### మనదేశం

- అతిపొడవైన డ్యామ్ హీరాకుడ్ (25,4 కీ.మీ)
- మిక్కిలి పొడవైన రోడ్డు వంతెన -పాట్నాలో గంగానది మీద గాంధీ సేతువు దీని పొడవు 5,575 కీ. మీ.
- అతి విశాలమైన ఎడారి థార్
- అతిపురాతన మ్యూజియమ్ కలకత్తాలోని ఇండియన్ మ్యూజియమ్
- అత్యంత పొడవైన రోడ్డు-గ్రాండ్ ట్రంక్ రోడ్. ఇది ఢిల్లీనుంచి చెన్నై వరకు గల రోడ్డు(2,400కీ.మీ.)
- అతిపెద్ద జూ ఆలీపూర్ జూ

### జి.కె.

- భారతదేశంలో బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ ఉద్యోగులను నియంత్రించడానికి బ్రిటీష్ పార్లమెంట్ చేసిన మొదటి చట్టం రెగ్యులేటింగ్ చట్టం 1773.
- భారతదేశ మొదటి వైస్రాయి గవర్నర్ల జనరల్ కానింగ్.
- కేంద్రంలో ద్విశాసనసభలను మొదటిసారిగా ప్రవేశ పెట్టిన చట్టం 'భారత ప్రభుత్వ చట్టం 1919'.
- 1919లో ప్రవేశపెట్టిన సంస్కరణల పనితీరును సమీక్షించడానికి 1927లో సైమన్ కమీషన్‌ను వేశారు.


## క్రైస్తవ సత్య గ్రంథశాల

పంతులు గారి మేడ, లతా హాస్పిటల్ ప్రక్కసందులో, పాత గాజువాక-26.

మా వద్ద : అన్ని రకాల బైబిల్స్ క్రైస్తవ భక్తి గీతాలు, భక్తుల చరిత్రలు ప్రభు రాత్రి సంస్కారపు ద్రాక్షరసము క్యాసెట్స్, సి.డిలు & డి.వి.డిలు, వి.సి.డి.లు వాక్యపు స్టికర్స్, కీచైన్స్ మరియు కాపరులకు విశ్వాసులకు కావలసిన ఆధ్యాత్మికమైన అన్ని పుస్తకాలు లభించును

వివరములకు : పాస్టర్ జె.ఆనందరావు. ఫోన్ : 0891-6993019 సెల్ : 9705340622

**FREE BIBLE BOOKS**

**WRITE / SMS TODAY**

S.VIJAYA PRAKASH
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.
Phone: 0883-2463541
Cell : 9346952065


**నీవు బలిని కోరువాడవు కావు (కోరిన యెడల) నేను అర్పించుదును**

# విశ్వాసం

**శ్రీమతి హెప్సిబా సుభాకర్**

ప్రభువునందు ప్రియమైన చిన్నారి పాఠకులకు మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు నామములో మీ అందరికి ధీవెనలు కలుగునుగాక! ఆమెన్ !!. ప్రియచిన్నారులారా! మరలా మిమ్మల్నందర్ని రాయబారి పత్రిక ద్వారా కలుసుకోవడానికి అంతేకాకుండా దేవుని అమూల్యమైన లేఖనాలను మీతో పంచుకోవడానికి దేవుడు చూపిన మహా కృపను నాకు భాగ్యంగా ఎంచుకొని దేవునికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అద్వితీయ సత్య దేవుడైన ప్రభువైన యేసు మనలనందర్ని సజీవులుగా ఉంచినందుకు ఆయన్ని ఎంతగానో స్తుతిస్తున్నాను.

ప్రియ చిన్నారులారా! సత్యము మనలను స్వతంత్రులుగా చేస్తుందని, ఆసత్యము ప్రభువైన యేసుక్రీస్తు అని మనము తెలుసుకున్నాము. ప్రభువైన యేసు క్రీస్తు సిలువలో కార్చిన తన అమూల్యమైన పరిశుద్ధ రక్తము మన ప్రతి పాపము నుండి మనల్ని కడిగి పాప, శాపాల నుండి మనకు గొప్ప విడుదల, స్వాతంత్ర్యాన్ని కలిగిస్తుందని మనము గత పత్రికలో నేర్చుకున్నాము.

ప్రియమైన పిల్లలూ! ఈసారి మన ప్రభువైన యేసు ప్రార్ధన ఆలకించువాడని, ప్రార్ధనలకు జవాబు అనుగ్రహించువాడని తెలుసుకుందాం. అంతమాత్రమే కాకుండా ఎవరి ప్రార్ధన ఆలకిస్తాడో ఎలాంటి ప్రార్ధన ఆలకిస్తాడో ఇప్పుడు మనం నేర్చుకుందాం.

యెహాను పత్రిక **5:13, 14, 15** వచనాలలో ఇలాగు వ్రాయబడియుంది. దేవుని కుమారుని నామమందు విశ్వాస ముంచు మీరు న్యి జీవం కలవారిని తెలుసుకొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేమనగా ఆయన చిత్తాను సారంగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననని మనము ఎరిగిన యెడల మన మాయనను వేడకొననవి మనకు కలిగినవని యెరుగుదము.

చూసారా పిల్లలు యేసు నామమునందు విశ్వాసముంచిన వారు ఎవరైనా సరే ఆయనను అడిగితే ఆయన మన ప్రార్ధన ఆలకించి సహాయం చేయు దేవునిగా మనకు కనిపిస్తున్నాడు కదా! అయితే పిల్లలూ మరొక్క మాట హెబ్రి ప్రతికలో ఇలా వ్రాసి ఉంది. అదేంటో తెలుసా హెబ్రి **11:6** లో చూస్తే విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయచేయు వాడనియు నమ్మవలెను కదా. అని వ్రాయబడి ఉంది. పిల్లలూ! సంపూర్ణంగా ముందు మనము యేసు క్రీస్తునందు విశ్వాసము కలిగి ఉంటేనేగాని మనము ఆయనకు ఇష్టులము కాలేము. కనుక అన్నింటి కంటే ముందు యేసుని నమ్ముదాం సరేనా. పిల్లలూ! మనం దేవుని సంబందులం ఎందుకో తెలుసా మనం ఆయనను నమ్మాము గనుక అప్పుడు మనకు అన్నీ సాద్యంగా యేసయ్య చేస్తారు. అంతేకాదు. అన్నింటికి జయించే శక్తి యేసయ్య సంపూర్ణంగా మనకు అనుగ్రహిస్తారు.

సరే పిల్లలూ! మన మంచి యేసయ్య విశ్వాసంతో మనం అడిగింది ఇస్తారో లేదో ఈ కథ ద్వారా తెలుసుకుందాం.ఒక గ్రామంలో చాలా కాలంగా వర్షాలు లేక పంటభూములన్నీ ఎండిపోయాయి. పశువులకు సరైన మేత లేదు. అంత మాత్రవేం కాకుండా బావులు చెరువులు అన్నీ ఎండిపోయాయయట. మనుష్యులు త్రాగటానికి కూడా సరిగా నీళ్ళు లేక చాలా ఇబ్బంది పడుతున్నారట. చాలా కరువు అనుభవిస్తున్నారట. ఇలాంటి సమయంలో ఆ గ్రామంలో జీవం గల ప్రభువైన యేసుక్రీస్తు ఆలయం (చర్చ్) ఉంది. ఆ చర్చ్ పాష్టర్ గారు (సంఘ కాపరి) ఆదివారం సంఘ ఆరాధనలో వారి సంఘంలో ఉన్న విశ్వాసులతో ఈ విధంగా చెబుతున్నారట, ప్రియ దేవుని పిల్లలారా మన గ్రామంలోనూ అంతేకాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాలలోనూ వర్షాలు పడక మనం అందరం చాలా ఇబ్బంది పడుతున్నాం మనం ఇన్ని రోజులుగా ప్రక్క గ్రామంలో నుండి ఏదో విధంగా నీరు తెచ్చుకొని కాలం గడిపాం గాని అక్కడ కూడా నీటి ఎద్దడి ఎదురయ్యింది. గనుక ఈ సమయంలో సకల సంవృద్ధి గల దేవుని కలిగియున్న మనమందరి ఒక వారం రోజులు ఉపవాసం ఉండి ప్రార్ధనలను చేద్దాం! మనకు దేవుడు తప్పక సహాయంచేస్తాడు రండి. ఉపవాస ప్రార్ధన కొరకు సమర్పించు కోండి. దేవుడు నమ్మదగినవాడు ఆయన తప్పక గొప్ప అద్భుతం చేస్తారు అని బోదించారట.

అయితే పిల్లలు అందరి ప్రాణాలు కాపాడుకోవడానికి విశ్వాసులందరూ ప్రార్ధనలు చేయడానికి సిద్దమయ్యారు. అప్పుడు వారంతా కలసి ఉపవాస ప్రార్ధనలు పగలు చఱ్చిలోను, రాత్రిళ్లు వారి గృహాలలోను బరంతో ప్రార్ధనలు చేస్తున్నారట. ఏమనంటే తండ్రీ యేసయ్య వచ్చే ఆదివారం నాటికి మా గ్రామంలోనూ చుట్టూ ప్రక్కల గ్రామల్లోనూ మెండైన వార్షలు దయచేసి మమ్మల్నందర్నీ కరువు నుండి శ్రమల నుండి మా ప్రాణాల్ని కాపాడండి నాయానా! నీ ఆకాశ వాకిళ్ళను తెరవండి తండ్రీ అని ఎడతెగక భారంతో ప్రార్ధిస్తున్నారట. అయితే ఒక కుటుంబంలో ఒక చిన్న పాప వారి తల్లిదండ్రులు, పెద్దలు చేస్తున్న ప్రార్ధనలు ఎంతో ఆశక్తితో వింటూ వారితోపాటు ప్రార్ధనలో ఏకీభవిస్తున్నదట.

పిల్లలు అప్పుడేమి జరిగిందో తెలుసా! ఆదివారం పాష్టరు గారు చెప్పినట్లు అందరూ సోమవారం ప్రార్ధనలు ప్రారంభించారు. శనివారం వరకు అందరూ ప్రార్ధనలు చేసారు వారు వర్షం అడిగిన ఆదివారం రానేవచ్చింది పిల్లలూ! ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు అందరూ ఎంతో భక్తితో చర్చ్‌కి బయలు దేరుతున్నారు. పిల్లలూ అందరూ చర్చ్‌కి వెళ్ళేటప్పుడు ఏమి తీసుకువెళతారు? బైబిల్, పాటల పుస్తకాలు మరియు వారు సమర్పించుకొనే కానుకలు కదూ! అలాగే అందరూ వాటని తీసుకొని బయలుదేరారు. ఇందాక మనం చెప్పుకున్న చిన్న పాప మాత్రం బైబిల్, పాటల పుస్తకం కానుకతో పాటు ఒక గొడుగు కూడా పట్టుకుందట. వాళ్ళ అమ్మానాన్న ఆ పాపను చూచి, ఓసి పిచ్చిదానా! ఇప్పుడు వర్షం రావట్లేదు కదా నువ్వు ఒక్కదానివే గొడుగు ఎందుకు తెస్తున్నావు? బరువు తప్ప మరే ఉపయోగం లేదు అని హేళన చేసారట. అప్పుడు ఆ పాప ఏమందో తెలుసా మనందరం ఆదివారానికల్లా వర్షం కావాలని అడాగాం కదా! యేసయ్య ప్రార్ధన వింటారిన వాగ్ధానం చేసారు కదా! ఆయన ప్రార్ధనకు జవాబు ఇచ్చేవాడు కదా! చర్చ్ అయిపోయాక వర్షం వస్తుంది కదా! అందుకే నేను గొడుగు తెచ్చుకుంటున్నాను. మీరు కూడా త్వరగా వెళ్ళి గొడుగులు తెచ్చుకొండి. చర్చ్‌కి టైమ్ అయిపోతుంది అందట. కాని వాళ్ళెవ్వరూ పాప మాట వినలేదు. అలాగే చర్చ్‌కి వెళ్ళారట. చూసారా పిల్లలు ఆ చిన్న పిల్ల ఎంత విశ్వాసంతో ప్రర్థించిందో నిజంగానే చర్చ్ అయిపోయాక యేసయ్య పాప విశ్వాసం చూసి చాలా సంతోషించి ఇష్టపడి వర్షం పంపిచారు. అప్పుడు అందరూ వర్షంలో తడుచుకుంటూ వెళ్ళారట ఈ పాప మాత్రం, హాయిగా గొడుగు నీడలో ఇంటికి వెళ్ళిందట. ఆ పాప విశ్వాస ప్రార్ధన వల్ల ఆ గ్రామమే కాదుగాని ఆ చుట్టుప్రక్కల గ్రామాలు వర్షంతో దీవించబడ్డాయి. వర్షపు నీరుతో బావులు నిండాయి, చెరువులు నిండాయి, పంటలు బాగా పండి సస్యశ్యామలంగా ఆ గ్రామాలు దీవించబడ్డాయి. చూసారా పిల్లలూ! యేసయ్య పట్ల మనం విశ్వాసం కలిగి ఉంటే అందరికీ దీవెనకరంగా ఉంటాం. మీరందరూ యేసయ్య ఇష్టపడే విశ్వాసం కలిగి ఉండాలని ఆశిస్తున్నాను.

(రాయబారి సౌజన్యంతో...)

**మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా అనేక జిల్లాలకు చేరుతున్నాయి. గమనించండి!**

*మీ సంఘాలలో చేయు సువార్త, సేవాకార్యక్రమాల వివరాలు మాకు పంపి, 'క్రైస్తవనాడు'ద్వారా అందరికీ తెలియునట్లు ప్రకటించండి. మరనేకులు అలా చేయుటకు పురిగొల్పువారిలో మీరు పాలివారవండి.*

**ఫోన్ : 9346960601, 9490266640, 9292006116**

హృదయపూర్వక అభినందనలు

దేవుని చిత్తాన్ని ఎరిగి నేటి క్రైస్తవ సమాజాన్ని ఆధ్యాత్మిక జీవితంలో నడుపుటకు వెలసిన క్రైస్తవనాడు రెండు సంవత్సరాలు దిగ్విజయంగా ముగించుకొని మూడవ సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా మా హార్ధిక శుభాకాంక్షలు తెలుపుతున్నాము.

క్రీస్తు సంఘాన్ని కట్టుటకు మూడవ సంవత్సరంలో కూడా క్రైస్తవనాడు తోడ్పడుతుందని ఆశిస్తూ...



బ్రదర్ వై. రామ్మోహన రావు

ఎం.వి.పి. కోలని, విశాఖపట్నం

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

ప్రభువునందు ప్రియులకు ! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!

★ సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దాని వలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట ఎంత మనోహరము.

ప్రశ్న : క్రైస్తవనాడు ద్వారా మీరెన్నో ఆధిక్యతలు పొందారని మా నమ్మకం. ఎంతో గొప్పగా ఆశీర్వాదాన్ని కూడా రిలీజ్ చేస్తున్నారని అనుకోవచ్చా?

జవాబు: నిజమే! క్రైస్తవనాడు ద్వారా క్రైస్తవలోకంలో అనేక అధిక్యతలను ప్రభువైన యేసుక్రీస్తు మాకుటుంబానికిచ్చారు. అవేవనగా ముందుగా నాకు తన జ్ఞానాన్ని దినమంతా తెలియజేస్తూ వ్రాయించుకుంటుంటారు. దేవునికే మహిమ. నాభార్య బిడ్డలకు బైబిలే నేర్చుకోమంటూ నాకు తెలిసిందీ నేర్పుతుంటాను. ప్రతిదినం రాత్రివేళ మాకుటుంబములో ప్రార్ధనచేసుకుంటాము. నాలుగేళ్లకే ఎందరికో తెలియని అనేక మర్మగర్భ విషయాలను బైబిల్లోనుండి యేసుక్రీస్తు నాకు తెలియజేస్తూ వ్రాయించారు. అవన్నీ వ్రాయుట నాకెంతో ఇష్టం. క్రీస్తు తన మహిమలో నన్ను తలగానే ఉంచారు. తోకగా ఉంచలేదు. లోకంలోనైతే నేను చిన్నవాడనే సుమా!

ప్రశ్న: నేటికాపర్లెందరో తమ బిడ్డలనుగూర్చి తమను గూర్చి అనేక ప్రణాళికలు వేస్తుంటారు. దీనిపై మీ అభిప్రాయమేంటి?

జవాబు: నేటివారైనా ఏనాటివారైనా ప్రణాళికలేయుట మనపనికాదు. ఏదైనా దేవునికి విడిచిపెట్టాలి. ఎందుకంటే అది దేవుడే సంకల్పిస్తాడు కాబట్టి. ఆయాపనులేవైనా అవి మనకోసమైనా, మనపిల్లలకోసమైనా సరే. దేవునికి అప్పగిస్తే తగిన కాలయులయందు మనకుటుంబం యావత్తును సక్రమంగా నడుపుతారు. తద్వారా మనకు మనకుటుంబం యావత్తూ లోకానికి ఆశీర్వాద కారణంగా కన్పడుతుందనుట అతిశయోక్తి కాదు. మన కుటుంబస్తులకు, బిడ్డలకు ఎవరికైనా "బైబిలు" అనగా "యేసుక్రీస్తు" ను నేర్పాలనే చెబుతుంటాను. బైబిలును మనం నేర్పామంటే వారికి లోకంలో ఎలాంటి బ్రతుకు ఇస్తే మంచిదో అటువైపు దేవుడే తోడుండి నడుపుతారు. ఇది లేఖనసత్యం. అందరూ ఎరుగుట అవశ్యం. ఏమంటారు?

ప్రశ్న : బోధనలలో మీకు వింతగా కన్పించేవి ఉన్నాయంటారా? ఉంటే అవేంటి?

జవాబు : చాలా ఉన్నాయి. కొందరు అలవాట్లో పొరబాటో లేక వీళ్ళ అధిక తెలివితేటలో, మరి గుడ్డితనమో నాకు తెలియదుకాని ఒక విషయం మీకు చెబుతాను, మీరూ ఆలోచించండి! మొదటి థెస్సలోనీకైయులకు, రెండవ థెస్సలోనీకైయులకు; మొదటి తిమోథీ, రెండవ తిమోథీ; మొదటి పేతురు, రెండవ పేతురు అలా చెప్తుంటారు. ఇది చాలా తప్పు. చరిత్రలో వ్రాయబడిన పరిపాలకుల్లో మెదటి పులకేశి, రెండవ పులకేశి లాంటివెన్నో చదువుతుంటాం. అంటే మొదటి వాడు, రెండవాడు వేర్వేరని అర్ధం. ఆ సంగతి మనకు తెలుసు. మరి బైబిల్లో మెదటి పేతురు, రెండవ పేతురు అని ఇద్దరున్నారంటారా? లేరనే లేఖనాలు చెప్తున్నాయి. కాబట్టి మొదటి పేతురు, రెండవ పేతురు అనకుండా పేతురు వ్రాసిన మొదటి పత్రిక, రెండవ పత్రిక అని బైబిల్లో వ్రాయబడింది. ఉన్నదున్నట్లు చదివితే చాలుగా! ఉన్నదున్నట్లు చదవని వారు గ్రుడ్డివారేకదా. వారిని గ్రుడ్డిగా నమ్ముతూ అనుసరించేవారు గుంటలో పడుట ఖాయం. ఆలోచించండి!

ప్రశ్న : వ్యక్తిగతంగా లేక కుటుంబపరమైన ఇబ్బందులొస్తే మినిస్ట్రీల అధిపతులకు చెప్తే ఏదైనా సహాయం అభిస్తుందని, వారు ఆదరించుట వలన బాధల్ని మరచి బలపడొచ్చని ఆశిస్తే వారేమో ప్రార్థన చెయ్యండి! అని చెప్తుంటారు. ఆయా సమయాల్లో మనకు ఇంకా వేదన పెరుగుతుంది. ఇది వారికి న్యాయమా? బైబిలు ఈ విషయంలో ఏమంటుంది?

జవాబు : ఎటువంటి ఇబ్బందులొచ్చినా ముందుగా దేవుని వేడాలి. దేవునికి మన ఇబ్బందులు తెలుసని గ్రహించుట అవశ్యం. ఆయనే వాటికి అనుమతి ఇచ్చాడని గ్రహించాలి. అయితే వాటి ద్వారానే మనల్ని దేవుడు ఘనపరుస్తున్నాడని ఎరుగుటే దేవుని ప్రేమించుట. అటువంటి సమయాల్లో మినిస్ట్రీ అధిపతులైనా ఎవరైనా సరే వారు క్రీస్తునందు సహోదరులే కదా. సహోదరుని కష్టమొస్తే ఆదరించి ఆదుకోని వారెవరైనా సహోదరులెలా అవగలరు? ఆలోచించండి! కంటికి కనబడే సహోదరునికి కష్టమొస్తే ఆదుకోక వెళ్ళి చలికాచుకొనుడి, తృప్తి పొందుడని చెప్పిన యెడల ఏమి ప్రయోజనమని లేఖనం చెబుతుంది. అలాగన్నవారెవరైనా లేఖనానికి వ్యతిరేకులే. ఆవిధంగా వారందరూ దేవునికి (వాక్యానికి) వ్యతిరేకులేనని గ్రహించుకోవాలి. కలిగియున్నవారెవరైనా సాటి సహోదరుడు లేమితో వస్తే ఆదరించుట లేఖనానుకూలం. లేమితో ఉన్నవారిని తాము ఆదరించగలరనే నమ్మకంతోనే దేవుడే పంపారేమోననే ఒక మంచి ఆలోచన వారికి రానందుకు చింతించాలి. వారు మంచి నాయకులై అందరి యెడల సమాన ఆదరణ కలిగి ఉంటారనే నమ్మకంతో తమను దేవుడే నియమించారేమోనని అటువంటి నాయకులు ఆలోచించుకోవాలని లేఖనాల్ని ఎరిగిన వారెందరో చెప్తుంటారు. వారు చెప్పింది లేఖనానుకూలమా కాదాయని మీరు ఆలోచించండి.

## దేవునికి ప్రతి విషయము సాధ్యమే

**ఎమ్.హెచ్. విజయ చిత్రాంజన్**

యేసుక్రీస్తు నందు క్రైస్తవనాడు పాఠకులకు నా హృదయపూర్తకవందనములు తెలియజేయుచున్నాను.

వాక్యభాగము : లూకా సువార్త 1:37 "దేవుడు చెప్పిన యే మాటయైనను నిరర్థకము కానేరుదు".

దేవునికి ప్రతి విషయము సాద్యము అని దేవదూత మరియకు విషయకు విపులముగా విశదీకరించెను. మరియకి ఉన్న సందేహములన్నిటిని దూరపరచిన పిదప దేవదూత తన సంభాషణమును ఈ విధముగా చెప్పి ముగించెను. దేవుడు చెప్పిన ఏ మాటయైనను నిరర్థకము కానేరదు. దేవదూత తన సంభాషణ ఈ విధముగా ఎందుకు ముగించెను? సంభవించేవన్నియు కూడా మానవునికి సాధ్యముకాదు. ఈ అధ్యాయములో చెప్పబడిన అసాధ్యమైనవి చేయుటకు దేవునికొక్కనికే సాధ్యము. అందుచేతనే దేవదూత మరియను దేవుని యందు నిమ్మకయుంచుము. ఆయనకు అన్నియు సాధ్యమే అని చెప్పెను.

కొన్ని పనులు నేను చేయలేకపోవుచున్నానని నిరుత్సాహపడనవసరం లేదు. మరియు జీవితములో దేవుడు ఏ విధముగా అసాధ్యమైన సంగతులు జరిగించియున్నాడో ఆ విధముగానే నీ జీవితములో కూడా అసాధ్యమైనవి చేయగలడు. ఎప్పుడు? నీవు ఆయన యందు నమ్మిక యుంచి, నిన్ను నీవు ఆయనకు సమర్పించుకొనినప్పుడు. సాధ్యమైనవి నీవు చేసి, అసాధ్యమైనవి దేవునికి విడిచిపెట్టుము.

ఈ దినాలోచన : నీవు చేయగలిగినది నీవు చేసి, నీ ద్వారా అసాధ్యమైనవి జరిగించుటకు దేవుని అనుమతించుము.

ప్రార్థన : నా జీవితములో అసాధ్యమైన వాటికొరకు, నిన్ను నేను నమ్మగలిగేటట్లు నాకు సహాయము చేయుము. యేసునామమున వేడుకొనుచున్నాను. ఆమెన్.

స్తుతి పాత్రుడు సౌజన్యంతో...

దేవుడు ఒక్కడే! బైబిల్ ఒక్కటే!! సంఘము ఒక్కటే!!! అదే...

క్రీస్తు సంఘము

★ బైబిల్ నందున్న ఒకే ఒక్క సంఘం (ఎఫెస్సీ 4:4-6, రోమా 16:16, 1కొరింథీ 12:12)
★ ప్రవక్తలు ప్రవచించిన సంఘం (యెషయా 2:2-4, మీకా 4:1-2, జెకర్యా 1:16)
★ పరలోకమందు వ్రాయబడిన సంఘం (హెబ్రీ 12:23)
★ యేసు కట్టుదునని చెప్పిన సంఘం (మత్తయి 16:18)
★ యేసు తన రక్తమిచ్చి కొన్న సంఘం (అపొ॥ కా॥ 20:28, ప్రకటన 5:9-10)
★ యేసు ఉండే సంఘం (మత్తయి 18:20)
★ రక్షణ పొందినవారు ఉండే సంఘం (అపొ॥కా॥ 2:47, ఎఫెస్సీ 5:23-30, 2 తిమోతి 1:10)

రోమా 16:16

వివరములకు: స్టీఫెన్ సుందర్. మేరుగుమాల, D.Th., సువార్తికులు
క్రీస్తు సంఘము, ముత్యాలరెడ్డి నగర్, 5 వ. లైను, గుంటూరు -522 007, సెల్: 944 1045 118

## సేవలో పాలిభాగస్తులవాలనే ఆసక్తి గలవారికి క్రైస్తవనాడు ఆహ్వానం..

# రండి! మీ సహకారం పెట్టుబడి రూపాన మార్చండి!!

క్రైస్తవనాడు మరింత విస్తరించాలనే ఆసక్తి కలిగి ఉన్నాం. దానికి మీ సహకారం అవసరం. కాబట్టి అవకాశమున్నవారు తమ స్పందనను తక్షణమే తెలియజేయగలరు. మీమీ ప్రాంతాల్లో ఏజెన్సీకై తగిన సొమ్ము మాకు చెల్లించి ఏజెన్సీని పొందగలరు. తద్వారా మీరూ మాతో పాలివారై లబ్ధిపొందగలరని ఆశిస్తున్నాం. ఆ విధంగా మనం కూడి దేవుని ఘనమైన వాక్య విశేషాల్ని అందరికీ చేరువయేట్లు చేయగలం. దేవుని జతపనివారలంగా ప్రభువిచ్చు మేలులను పొందుతూ అనేకులకు ఆదర్శవంతులమై, ఆచరణీయంగా మనల్ని మనం ప్రభువు పనిలో కట్టుకుందాం! లోకానికి కనబర్చుకొందాం!! మరెందరో మన ద్వారా ఆనందంగా జీవించేందుకు మన వంతు ప్రయత్నం మనం చేద్దాం!!! దేశ సౌభాగ్యంలో క్రైస్తవనాడు, తద్వారా మనం భాగస్వామ్యులమై అనేకులకు పని కల్పిస్తూ సంతోషిస్తూ ప్రభువు పనిలో జతపనివారమై పరలోకం పొందుటకు సిద్ధపడదాం. అంతమువరకు ఆయనే మనలను సరిచేయును. దేవుడు అట్టి కృపను సదాకాలం మనకు దయచేయును గాక.

_ఎడిటర్

RNI APTEL/2006/17980



# రెవరెండ్లూ, డాక్టర్లూ, బిషప్‌లూ.... మీకోమాట!?!

★ మీరు దయచేసి వినుడి నేను ఎవరియెడలను పక్షపాతినైయుండను. నేను ఎవరికిని ముఖస్తుతికై "బిరుదులు" పెట్టను. ముఖస్తుతి చేయుట నా చేతకాదు. అట్లు చేసినయెడల నన్ను సృజించినవాడు నన్ను శీఘ్రముగా నిర్మూలము చేయును.

**బైబిల్ కాలేజీలు, సంస్థలు క్రైస్తవులకిచ్చే డాక్టరేట్లపై సంచలనాత్మక వివరణలు వీలునుబట్టి వివరిస్తాం ఇకపై వచ్చే ప్రతీ క్రైస్తవనాడును మిస్సవకుండా చదవండి!...**

## బ్రతకడానికి, గొప్పోళ్ళ పంచన పబ్బం గడుపుకోడానికోసాకు.... బైబిల్ కాలేజీ?!

❑ కాలేజీలకే అర్థం పర్థం ఉండదు! కానీ "డాక్టరేట్లు" ఇచ్చేస్తాయి, ఇదేం చోద్యం? ❑ "దురద" ఉన్నవారి "చేతి చమురు" వదిలించుకొని కొనుక్కుంటున్న పనికి మాలిన డిగ్రీలు ❑ బిరుదులు పరిచర్యచేసే క్రైస్తవులకు అవసరమా?

అని ప్రశ్నిస్తున్న వాక్య ప్రేమికులు! యేసుకే లేనివి, అపోస్తులులకు, ఆనాటి వారెవరకీ అక్కరలేని బిరుదులు వీరి పేర్ల ముందర తగిలించుకొనుట భావ్యమా? అని ప్రశ్నిస్తున్నవారెందరో?

**క్రైస్తవనాడు పాఠకులకోసం వాక్యానుసార వివరణలు రాబోతున్నాయ్....**

❑ నిజంగా క్రీస్తు పరిచర్య చేయాలనుకున్న వారికి డిగ్రీలు, బిరుదులు అవసరమా? ❑ క్రీస్తు పరిచర్యంటే సేవ చెయ్యడం. సేవకులకెక్కడైనా బిరుదులుంటాయా? ❑ పనివారు జీతానికి పాత్రలంటుంది బైబిలు. వీరి దగ్గర పనిచేస్తున్న సేవకులకు వీరు బిరుదులిస్తూ సత్కరిస్తారా? ❑ బిరుదులతో పని వారిని పొగడతూ పదిమందిలో ఘనపర్చగలరా? మొదలగు ప్రశ్నలెన్నో క్రైస్తవలోకంలో ఉత్పన్నమౌతున్నాయి. జవాబేంటి?

★ **విందులలో అంగ్రస్థానములను సమాజ మందిరములలో అగ్రపీఠములను సంత వీధులలో వందనములను మనుష్యులచేత బోధకులని పిలువబడుటయు కోరుదురు.**

ప్రతి అంశానికి సంబంధించిన వివరణలు వరుసగా ఇవ్వబడతాయి. తప్పక చదవండి! బలపడండి!! వాటిపై మీ ఉద్దేశ్యములను మాకు వ్రాయండి!!! ప్రచురిస్తాం.


# ఆహ్వానం

# V.V.B.S.

## (VISAKHA VALLEY BIBLE SCHOOL)

నందు రెండు సంవత్సరముల తర్ఫీదునకు....

(Eng / Telugu) అడ్మిషన్లు కోరబడుచున్నవి. ఇంటర్ ఆపై చదువు చదివిన (మగవారు) బైబిలు నేర్చుకొనుటకు మరియు సేవ చేయుటకు ఇష్టపడువారికి ఇదొక సువర్ణావకాశం. ప్రస్తుతం వారానికి 2దినముల క్లాసులు జరుగుచున్నవి. రెగ్యులర్ క్లాసులు జనవరి 2009 నుండి ప్రారంభం. అనుభవజ్ఞులు, ప్రతిభావంతులు, మరియు సువార్త పక్షముగా సమర్పించుకొన్న ఉపాధ్యాయులు బోధించెదరు.


సంప్రదించండి

**విశాఖవేలీ బైబిల్ స్కూల్,**

ఎమ్.ఐ.జి.62, సమతానగర్, పెదగంట్యాడ, గాజువాక, విశాఖ-44

ఫోన్ : 9849546828, 9908165370


**మూడవ సంవత్సరములోనికి ప్రవేశించిన క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రికకు అభినందనలు. మా ఆత్మీయ కుమారుడైన ఎడిటర్ వై.కనకరాజుకు మా ప్రేమాపూర్వక ఆశీస్సులు. ప్రభువు క్రైస్తవనాడును మరింత విస్తరించేట్లు ఆశీర్వదించాలని మా ప్రార్థన మరియు మా ఆకాంక్ష.**



**బ్రదర్ గండి సామ్యూల్ జాన్ దంపతులు**

బేతేల్ అసెంబ్లీ, పోతినమల్లయ్యపాలెం, విశాఖపట్నం.

## పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యత - యేసుక్రీస్తు

క్రైస్తవనాడును ఆదరిస్తూ, సహకరిస్తూ, ప్రోత్సహిస్తున్న మీ అందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు

**క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు**

**ఇప్పటికీ చందాలు పంపనివారికి చందాలు పంపమని తెలియజేస్తున్నాం. వద్దనుకొనువారు మాకు తెలియజేయండి!**



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*